నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
శనివారం 23 డిసెంబర్ 2023





## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

–డి.అంజయ్య మండల విద్యాధికారి




వివరాలు 4లో

## పరిపాలన సౌలభ్యం కోసమే గ్రామపంచాయతీకి సొంతభవనం

– సర్పంచ్ సంజీవమ్మ




వివరాలు 5లో

## అక్రమ ఇసుక రవాణదారులపై అధికారుల చర్యలు

–రెవెన్యూ అధికారులు వివక్ష చూపుతున్నారని పలువురి అవేదన
–అక్రమ ఇసుక రవాణపై చర్యలు తప్పవని తహసిల్దార్ హెచ్చరిక



వివరాలు 8లో

# నక్క వాగులో... ఇసుక మాఫియా...?




వాల్టా చట్టానికి తూట్లు.. ప్రభుత్వాలు మారిన అధికారుల తీరు మారడం లేదు.. నిద్రమత్తులో జిల్లా యంత్రాంగం..

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్: అధికారుల తూతూ మంత్రపు చర్యల వల్ల అక్రమంగా తయారు చేస్తున్న కృత్రిమ ఇసుక తయారీ దారులు మాఫియాగా ఏర్పడి వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ పర్యావరణ వినాశనానికి పాల్పడుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరిస్తున్నారు. కొందరు అధికారులు ముడుపులకు ఆశపడి అక్రమార్కులకు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా జరగబోయే దాడుల గురించి అక్రమార్కులకు సమాచారం చేరవేసి గురుభక్తి చాటుకుంటున్నట్లు వినికిడి. దీనివల్ల ఎక్కడికక్కడ, ఎప్పటికప్పుడు అక్రమార్కులు తప్పించుకుంటున్నట్లు బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. వీటన్నింటి వెనక ఓ బడా నేత కల్నాయక్ ఉండి అక్రమ తంతు సాగిస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంపై సూర్య దినపత్రిక ఎక్స్ క్లూజివ్ కథనం.. కంది,సంగారెడ్డి, పటాన్ చెరు మండలాల పరిధి గ్రామాలైన ఇస్మాయిల్ ఖాన్ పేట, బ్యాతోల్, లక్షారం, చిదురుప్ప గ్రామాల గుండా సాగే నక్కవాగు అక్రమ ఇసుక తయారీ వ్యాపారులకు వరంగా మారింది. నిర్మాణ రంగంలో ప్రధానంగా వాడే ఇసుక అక్రమ వ్యాపారులకు కాసుల వర్షం కురిపిస్తుంది అంటే అతిశయక్తి కాదు. కొందరు వ్యాపారులు



ముఠాగా ఏర్పడి ఈ అక్రమ వ్యాపారం సాగిస్తున్నట్లు సమాచారం. నక్క వాగులో పదుల సంఖ్యలో ఏర్పాటు చేసిన కృత్రిమ ఇసుక ఫిల్టర్ల ద్వారా నిత్యం వేల టన్నుల కృత్రిమ ఇసుక జాతీయ రహదారి గుండా నగరానికి, పట్టణాలకు తరలిస్తున్నా సంబంధిత శాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ రకంగా వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నా అధికారులు మాత్రం స్పందించడం లేదు.

వివరాలు 8లో

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మరో కీర్తి

- న్యాక్ ఏ ' గ్రేడ్ సాదించిన సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల....
- సంతోషం వ్యక్తం చేస్తూ,అధ్యాపాకులకు, అభినందనలు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.



సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు న్యాక్ లో ఏ 'గ్రేడ్ తో రాష్ట్రంలో రెండవ స్థానం లో నిలిచిన సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సంతోషం వ్యక్తం చేశారు.. ఎన్నో ఏళ్ల ఘన కీర్తి కలిగిన, ఎంతో మంది చదివి ఉన్నత స్థాయి లో తీర్చిదిద్దిన సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరో కీర్తి ఘటించిందని, న్యాక్ గ్రేడింగ్ లో మరో ముందడుగు వేసిందని, ఇటీవల న్యాక్ బృందం సిద్దిపేట డిగ్రీ కళాశాల ను సందర్శించారని అన్నారు.వారు కళాశాల పని తీరు పై సంతృప్తి వ్యక్తం చేస్తూ సిద్దిపేట డిగ్రీ కళాశాల ఏ 'గ్రేడ్ గా గుర్తింపునిచ్చారని తెలిపారు. రాష్ట్రం లో ఖమ్మం మొదటి స్థానం లో నిల్వగ సిద్దిపేట డిగ్రీ కళాశాల రెండవ స్థానం లో నిలిచించిందని పేర్కొన్నారు..ఎంతో శ్రమ తో కళాశాల ను వరుసగా నాల్గవ సారి న్యాక్ గుర్తింపు ను పెంచుకుంటూ పోతున్న అధ్యాపకుల కృషి కి అభినందించారు.విద్యార్థుల కు శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తి తో కళాశాల కు మరిన్ని గుర్తింపు తీసుకరావాలని, సమిష్టి కృషి కి పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు.

# టిఎస్ ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలి

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన వైస్ చైర్మన్, ఛీఫ్ కార్య నిర్వాహరుడు జక్కుల మల్లేష్, చీఫ్ వైస్ సుశీల్తో పాటు కాటం నీలిమి, గంట సత్యనారాయణ రెడ్డి. పి. సుదర్శన్, జి. కృష్ణ, సిహెచ్.పిదేవి, శంకరయ్య ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీ కొమిరెల్లి రాజిరెడ్డి, అడిషనల్ జనరల్ సెక్రటరీలు జి. అబ్రహాం, సి.గోపాల్, అబ్దుల్ హఫీజ్ ఖాన్, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు ఎస్. సాయిరెడ్డి, పి. సుభాష్, జి. కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ఎం.వి.చారిలతో పాటు రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు, కార్యనిర్వాహక కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు, కల్చరల్ కార్యదర్శులు, కోశాధికారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో 9 మందితో కోర్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. వెంటనే అన్ని రీజియన్లలో సమావేశాలు ఏర్పాటు చేసి రీజనల్ కమిటీలు వేయాలని నిర్ణయించడం జరిగింది. అలాగే ప్రతి డిపోలో యూనియన్ యొక్క జెండా దిమ్మెలను సిద్ధం చేసి జెండా పండుగలను చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. సీజనల్ కమిటీల బాధ్యతలు తీసుకున్న వారు డిపో కమిటీలను వేయాలని తీర్మానించడం జరిగింది. గత 10 సంవత్సరాల నుండి కేసీఆర్ పాలనలో దగాపడ్డ ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారానికి వెంటనే ముఖ్యమంత్రి , కార్మిక శాఖ మంత్రికి విజ్ఞాపన పత్రాలు ఇవ్వాలని, అలాగే తక్షణమే ఆర్టీని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం పైన వత్తిడి తేవాలని నిర్ణయించడం జరిగింది. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం ప్రక్రియ సత్వరమే పూర్తి చేయటానికి వెల్ఫేర్ కమిటీలను రద్దు చేసి యూనియన్లను వునరుద్ధరించే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని నిర్ణయించుకున్నారు. విలీనం కమిటీ సత్వరమే యూనియన్లలో సమావేశం ఏర్పాటు చేయాలని,నోటిఫికేషన్ విడుదల చేస్తూ అందులో ఆర్టీసి కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులులాగా గుర్తించే తేది, అపాయింటెడ్ తేదీనిప్రకటించి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు ట్రెజరీ ద్వారా చెల్లించే విధంగా ముందుకు సాగాలని తీర్మానించుకున్నారు.2017, 2021 వేతన సవరణలు చేయాలి. 2013 వేతన సవరణ బాండ్ల డబ్బులుచెల్లించాలి. సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలి. 179 నెలల డిఏ ఎరియర్స్ చెల్లించాలి..2019 సమ్మెకాలంలో పెట్టిన పోలీసు కేసులను ఎత్తి వేయాలని తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలనే డిమాండ్లను ప్రభుత్వం ముందు పెట్టి పరిష్కారం చేసుకునే విధంగా కార్మికుల ఐక్యత చాటుకోవాలని తీర్మానించుకున్నట్లు యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి తెలిపారు.

# స్టార్ హాస్పిటల్‌లో కాలేయం ఉభయ తమ్మల మార్పిడి



హైదరాబాద్ మేజర్ న్యూస్: తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మొట్టమొదటిసారిగా హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ స్టార్ హాస్పిటల్ జయవంతంగా కాలేయం ఉభయ తమ్మల మార్పిడిని (డ్యూవల్ లోబ్ లివర్ ట్రాన్స్ప్లాంట్) 16 గంటల్లో పూర్తి చేసి సరికొత్త చరిత్ర సృష్టించారు. కర్నూల్కి చెందిన 35 ఏళ్ల మహేశ్ కి తన భార్య, సోదరుడి నుంచి తీసిన రెండు కాలేయతమ్మెల మార్పిడి శస్త్ర చికిత్స చేశారు. అతిగా మద్యం సేవించడం వల్ల మహేష్ కు కాలేయవ్యాధి వచ్చింది.116 కిలో గ్రాముల శారీరకబరువు ఉన్న మహేశ్ అంతిమదశలో ఉన్న కాలేయవ్యాధితో స్టార్ హాస్పిటల్స్ లోని డా. రాఘవేంద్రబాబు (ఛీఫ్ ఆఫ్ లివర్ ట్రాన్స్ప్లాంట్) ఆధ్వర్యంలో అతిసంక్లిష్టమైన శస్త్రచికిత్స చేశారు. ఒకేసారి కాలేయంలోని రెండుతమ్మెలను విజయవంతంగా మార్చిన అతికొద్దిమంది మనదేశ వైద్యులలో ఒకరుగా వారు నిలుస్తూ, ఎందరో వ్యాధిగ్రస్తులలో కొత్త విశ్వాసాన్ని నింపుతున్నారు.మద్యపానం అలవాటు వున్న మహేష్ కు ప్రాథమిక పరీక్షల అనంతరం పరిస్థితి, ప్రామాణికమైన కాలేయమార్పిడి మార్గదర్శక నియమాలకు అనుగుణంగా లేదని స్పష్టమయింది. (డ్యుయల్ లోబ్ లివర్ ట్రాన్స్ ప్లాంట్) అంటే, కాలేయంలో కుడి, ఎడమ వైపుల ఉండే రెండుతమ్మెలను ఒకేసారి మార్చటం. ఇది చాలా క్లిష్టమైన శస్త్రచికిత్స, మనదేశంలో చాలా అరుదుగా జరుగుతున్న ప్రక్రియ. ఇక, ఈ పద్ధతి శస్త్రచికిత్సలో అత్యంత విజయాలను చూస్తున్న దక్షిణ కొరియా వంటి దేశాలలోనూ, బహు అరుదుగానే జరుగుతున్న ప్రక్రియ ఇది. దీని డా. రాఘవేంద్రబాబు, వైద్య బృందం 16 గంటల్లో పూర్తి చేసింది

# ప్రాంతీయ కంటెంట్ పోర్ట్ ఫోలియోను మెరుగు పరచడంలో భాగంగా ఆహా

### తెలుగు,తమిళంతో భాగస్వామ్యం చేసుకున్న ఎయిర్ టెల్ ఎక్స్ ట్ స్ట్రీమ్ ప్లే

### భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతీయ ఓటిటి ప్లేయర్లలో ఆహా ఒకటి

హైదరాబాద్,(మేజర్ న్యూస్ ప్రతినిధి): భారతదేశవు ప్రీమియర్ కమ్యూనికేషన్స్ సోల్యూషన్స్ ప్రొవైడర్, భారతి ఎయిర్టెల్..నేడు ఐదు మిలియన్లకు పైగా పెయిడ్ సబ్స్ క్రైబర్లతో భారతదేశంలో ..వేగంగా అభివృద్ధి చెందుతున్న ఓటిటీ అగ్రిగేటర్ సర్వీస్ అయిన ఎయిర్ టెల్ ఎక్స్ ట్రిమ్ ప్లే, ఇప్పుడు దానిసబ్ స్క్రైబర్లకు ఆహా తమిళం,తెలుగును అందిస్తుంది.ఆహా ఓటిటి, అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్, మై హోమ్ గ్రూప్ మధ్య జాయింట్ వెంచర్, ఇది 2020లో ప్రారంభించబడింది.ఇది దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతీయ ఓటిటి ప్లాట్ఫారమ్లలో ఒకటి. ఆహా టాక్ షోలు,రియాలిటీ టీవీతో పాటు 750కు పైగా చిత్రాలు,40కు పైగా ఒరిజినల్ షోలను కలిగి ఉన్న విభిన్న ఒరిజినల్ కంటెంట్ని అందిస్తుంది.భాగస్వామ్యం పై వ్యాఖ్యానిస్తూ.. మిస్టర్ ఆదర్శ్ నాయర్, సిఈఓ- ఎయిర్టెల్ డిజిటల్ మా ప్లాట్ఫారమ్ కు ఆహా టీమ్ ని స్వాగతిస్తున్నాం. వారితో సహకరించడానికి భారతదేశం అంతటా వారి కంటెంట్ ను ప్రేక్షకులకు అందించడానికి ఎదురుచూస్తున్నాం. సంవత్సరాలుగా, మేము ప్రాంతీయ కంటెంట్ ప్రాముఖ్యతను పొందడం, దేశంలోని భాష యొక్క అడ్డంకులను అధిగమించడం గమనించాం అన్నారు. ఆహా తో భాగస్వామ్యం కేవలం తమిళనాడు,ఆంధ్రప్రదేశ్ తెలంగాణలోని ప్రేక్షకులకు మాత్రమే కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాల ప్రేక్షకులకు కూడా ఉత్తమమైన తమిళ,తెలుగు కంటెంట్ ను అందజేస్తుంది.ఎయిర్ టెల్ ఎక్స్ ట్రీ మ్ ప్లే వద్ద, దేశంలోనే అతిపెద్ద ఓటిటి,అగ్రిగేటర్గా,ప్లేయర్ల కు విశ్వసనీయ భాగస్వామిగా ఉండటానికి ఆవిష్కరణ ధర,ఇతర సవాళ్లను పరిష్కరించడం లో వారికి సహాయపడటానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ..మిస్టర్ రాకేష్, సీనియర్ విపి హెడ్- ఎస్వీఓడి బిజినెస్ స్ట్రాటజీ, ఆహా, ఇలా అన్నారు, ఎయిర్టెల్ ఎక్స్ టమ్ ఈ వ్యూహాత్మక సహకారాన్నిఆవిష్కరిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ఇది మా కొనసాగుతున్న మిషన్ లో ప్రతి తెలుగు,తమిళ ప్రేక్షకులను చేరుకోవడంలో గణనీయమైన వురోగతి. ఎయిర్టెల్ ఎక్స్ ట్ స్ట్రీమ్ భాగస్వామ్యం మా పరిధిని ప్రభావాన్ని మెరుగుపరుస్తుందని మేము ఆశిస్తు న్నాం .ఇది విస్తృత ప్రేక్షకులను ఆకర్షించడంలో మాకు సహాయపడుతుంది.మేము కలిసి, వినోద అనుభవాన్ని పునర్నిర్వచించటానికి కట్టుబడి ఉన్నాము, మా ప్రత్యేక కంటెంట్ వీక్షకుల హృ ఎదయాలను చూరగొంటుందని పేర్కొన్నారు.ఎయిర్టెల్ ఎక్స్ ట్ స్ట్రీమ్ ప్లే భారతదేశవు అతి పెద్ద ఓటిటి కంటెంట్ ను ఒకే యాప్లో సమగ్రంగా అందిస్తుందన్నారు.

# ప్రాణం తీసిన అతివేగం

### రాయదుర్గంలో కారు ప్రమాదం, ఒకరు మృతి, నలుగురికి గాయాలు



రాయదుర్గం,మేజర్ న్యూస్ : రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఒక్కసారిగా బోల్తా పడటంతో ఘోరప్రమాదం జరిగింది. కారులో ఉన్న వారిలో ఒకరు మృతిచెందగా.. మరో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి.ఎస్ ఐ విజయ్ తెలిపిన వివరాల ప్రకారం గచ్చిబౌలి కేర్ ఆస్పత్రి వద్దకు రాగానే ఒక కారు అతివేగంగా నడిపారు. దాంతో.. అదుపు తప్పి వేగంగా డివైడర్ను ఢీకొట్టింది. దాంతో.. ఆ కారు పల్టీలు కొట్టింది. ఈ సంఘటనతో మిగతా వాహనదారులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఐదుగురు యువకులు ఉన్నారు. ఇందులో శివరామకృష్ణ అనే యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరో నలుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు పోలీసులకు, అంబులెన్స్కు సమాచారం ఇచ్చారు. దాంతో.. గాయపడ్డవారిని పోలీసులు ఆస్పత్రికి తరలించారు. శివరామకృష్ణ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు చెప్పారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేశామనీ దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు చెప్పారు. కాగా.. అతివేగంగా కారు నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లతో కేటీఆర్ సమావేశం



ఈ సమావేశంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,హమీద్ పటేల్,మంజుల రఘునాథ్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్,సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచిందని, హామీలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని కేటీఆర్ అన్నారు.జీహెచ్ఎంసీలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నగర అభివృద్ధికి ఎప్పటిలాగే నిరంతరంగా కృషి చేస్తుందన్నారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసమే పని చేసే పార్టీ బీఆర్ఎస్ అని కేటీఆర్ అన్నారు. జీహెచ్ఎంసీలో భారత రాష్ట్ర సమితికి అపూర్వ విజయం అందించడంలో కీలక పాత్ర వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులకు కేటీఆర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

### సర్కిళ్లవారీగా వంద శాతం

# ఆస్తిపన్ను వసూలు చేయాలి

ఆస్తి పన్ను వసూళ్ల పై క్షేత్రస్థాయిలో జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు, ఏ.ఎం.సి లు ప్రతి రోజు రివ్యూ నిర్వహించాలని తెలిపారు. బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్ స్పెక్టర్లు ప్రతి రోజు ఉదయం విధులకు హాజరై రిపోర్ట్ చేయాలని తెలిపారు. ఆన్లైన్ లో వాసులు చేసిన మొత్తం ఎప్పటి కప్పుడు అప్ డేట్ చేయాలని ఆదేశించారు టాప్ 100 పన్ను బకాయిలు రోజు వారి వసూలుపై సమీక్ష చేయాలని అడిషనల్ కమిషనర్ జోనల్ కమిషనర్ లను ఆదేశించారు ఒల్డ్ పి టి ఎన్ వున్న బకాయిలను వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్ జోనల్ కమిషనర్లు వెంకటేష్ దోత్రె, మమత, శ్రీనివాస్ రెడ్డి, రవికిరణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో కంటైనర్ ఢీకొని వ్యక్తి మృతి



మియాపూర్,మేజర్ న్యూస్ : కంటైనర్ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.సిఐ తెలిపిన వివరాల ప్రకారం ఎస్ ఆర్ నగర్ కు చెందిన బట్టు శ్రీకాంత్ గత మూడు సంవత్సరాలుగా మియాపూర్ లోని బర్గర్ కింగ్ లో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నాడు.కాగా గురువారం రాత్ర డ్యూటీ ముగించుకొని శుక్రవారం ఉదయం 5.30 గంటలకు తన నివాసానికి ఎస్ ఆర్ నగర్ కు మియాపూర్ నుండి వెళ్తున్న క్రమంలో మియాపూర్ చౌరస్తా వద్ద అతివేగంగా వచ్చిన కంటైనర్ ఢీకొట్టడంతో అతని తలకు తీవ్రంగా గాయం కావడంతో బట్టు శ్రీకాంత్ అక్కడికక్కడే మృతి చెందాడు.తండ్రి బట్టు సజ్జన్ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ టు లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో నూతనంగా నిర్మిస్తున్న స్వామివారి కల్యాణ మండపం వూజ వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది. ఆలయ ధర్మకర్త శ్యామల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించే ఈ కళ్యాణ మండపం భూమి వూజ వేడుకకు శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరేక వూడి గాంధీ, డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ప్రత్యేక వూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. అరుణ్ గురుస్వామి పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు అఖిలేశ్వర శర్మ వేదమంత్రాల సాక్షిగా శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలు శివ నామస్మరణతో ఆలయ పరిసరాలు మారు మోగాయి. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు కాశినాథ్ యాదవ్, జోగిపేట్ భాస్కర్, లింగయ్య, గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, యాదవ రెడ్డి, రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, అఖిలేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నిరసన

- ఎంపీలను సస్పెండ్ చేయడం సిగ్గుచేటు
- జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో మియాపూర్ ఆల్విన్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం



మియాపూర్,మేజర్ న్యూస్ : పార్లమెంట్ లో ఎంపీలపై బహిష్కరణ వేటును కేంద్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా ఇండియా కూటమి ఆందోళన చేపట్టింది. మల్లికార్జున్ ఖర్గే ,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు,సీఎం ఏ.రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మియాపూర్ ఆల్విన్ కాలనీ చౌరస్తా వద్ద శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటుపై జరిగిన దాడికి ప్రధాన మంత్రి మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమాధానం చెప్పకుండా ఎంపీలను సస్పెండ్ చేయడం మంచిది కాద న్నారు. ప్రశ్నిస్తే కేసులు, పార్లమెంట్ నుంచి బహిష్కరణ వేటు వేయడం, భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారని జగదీశ్వర్ గౌడ్ విమర్శిం చారు. 138 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ దేశ అభివృద్ధిలో,ఆర్థిక వ్యవస్థలో పెను మార్పులు తీసుకువచ్చి, భారత దేశ స్వాతంత్ర్యం కోసం ఈ పార్టీలో ఎందరో మహానుభావులు శ్రమించారన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 140 మందికిపైగా సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఎన్నికల ముందు దేశ సరిహద్దుల్లో చిన్న చిన్న సంఘటనలు సృష్టించి, దేశ ప్రజలలో భావోద్వేగాలు రగిలించి, అధికారంలోకి రావడం తప్పా దేశానికి బీజేపీ ఏమీ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరే టర్లు భాను ప్రసాద్,జనకిరమరాజు, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు,నాయ కులు శ్రవణ్ కుమార్,మహిపాల్ యాదవ్,ఇలియస్ షరీఫ్,సాంబశివరావు, వీరేందర్ గౌడ్,మారేలా శ్రీనివాస్,బాప్పక యాదగిరి,కల్పన ఏకాంత్ గౌడ్,సాయి బాబా,సురేష్ నాయక్, నగేష్ నాయక్, శేఖర్ ముదిరాజ్,వెంకటేశ్ గౌడ్,నరేందర్ గౌడ్,రవి కుమార్, విజయభాస్కర్ రెడ్డి,నవీన్ రెడ్డి,రాజీ రెడ్డి,పప్రసాద్,మల్లికార్జున్ రావు,ఖాజా, ముకన్న, గోపాల్,సయ్యద్ తహెర్ హుస్సేన్,రమేష్,కృష్ణ గౌడ్,,మహిళలు రేణుక,శిరీష సత్తుర్, నాగమణి, స్వాతి తదితరులు పాల్గొన్నారు..



## పార్లమెంట్ సభ్యుల సస్పెన్షన్ మోదీ నిరంకుశ వైఖరికి పరాకాష్ట : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పార్లమెంటులో 141 మంది సభ్యులను నిరంకుశంగా సస్పెండ్ చేసినందుకు నిరసనగా ఇండియా కూటమి ఆధ్వర్యంలో పలు రాష్ట్రాలలో శుక్రవారం నిరసన కార్యక్ర మాలు చేపట్టారు. ఆ నిరసన కార్యక్రమా లలో భాగంగా హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. ఈ కార్యక్ర మంలో కూకట్ పల్లి నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బండి రమేష్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయ కులు , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్లమెంటులోకి అగంతకుల చొరబాటును నిరోధించలేని అసమర్ధ మోదీ ప్రభుత్వం తన భద్రతా వైఫల్యాలను కప్పిపుచ్చుకో వడానికి చేసిన ప్రయత్నమే పార్లమెంటు సభ్యుల ముకుమ్మడి సస్పెన్షన్ అని అన్నారు. ప్రజాస్వామ్యంలో నియంతృత్వ పోకడలు పనికిరావని అన్నారు. ఇంత గొప్పలు చెప్పుకునే మోదీ సారధ్యంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంటు సభ్యులకే రక్షణ లేకుండా చేసిందని అన్నారు. దానిపై కనీసం ప్రభుత్వం ఒక ప్రకటన కూడా పార్లమెంటులో చేయలేదని, దేశ హోం మంత్రి కానీ, ప్రధానమంత్రి కానీ పార్లమెంటులో ఈ సంఘటనపై ప్రకటన చేయాలనే డిమాండ్ తో విపక్ష సభ్యులు పార్లమెంటులో నిరసనలు చేపట్టారని తెలిపారు. వారికి సమాధానం చెప్పకుండా సభ్యులను దేశ చరిత్రలో ఎప్పుడూ కూడా లేని విధంగా సస్పెండ్ చేయడం దారుణమని, దానికి మోదీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# తెలుగు వారు గర్వించే లెజెండ్ కృష్ణవేణి

- ఆకృతి వారిచే 24న కృష్ణవేణి శత వసంత మహోత్సవం
- ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃనటి, గాయని, నిర్మాత, స్టూడియో అధినేతగా పలు బాధ్యతలు చేపట్టిన కృష్ణవేణి ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారు గర్వించే సినీ విధూషిమణి అని ప్రముఖ నిర్మాత, తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యదర్శి టి. ప్రసన్నకుమార్ అన్నారు. శుక్రవారం ఫిలిం ఛాంబర్లో ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఆకృతి అధ్యక్షుడు సుధాకర్, నిర్మాత అనురాధాదేవి, సీనియర్ పాత్రికేయులు బగీరథతో కలిసి మీడియా సమావేశం నిర్వహించి . ఆకృతి ఆధ్వర్యంలో సాంస్కృతిక బందు సారిపల్లి కొండలరావు సౌజన్యంతో డిసెంబర్ 24న నిర్వహించే కృష్ణవేణి శత వసంత మహోత్సవానికి సంబందించిన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఎన్టీఆర్ లాంటి మహానటుడుకి మన దేశం మొదటి అవకాశంగా వేషం ఇచ్చారన్నారు. మహానటులు ఎన్టీఆర్, ఏయన్నార్‌ను కలిపి మొదటి సారిగా పల్లెటూరి పిల్ల నిర్మించారని గుర్తు చేశారు. మహానటులు ఎస్వీ రంగారావు, సూర్యకాంతం, అంజలీదేవితో పాటు సంగీత దర్శకుడుగా ఘంటసాలను మొదటి సారి పరిచయం చేసిన ఘనత కృష్ణవేణిదంటు ప్రస్తుతించారు. ప్రముఖ పాత్రికేయులు బగీరథ మాట్లాడుతూ 1936 నట జీవితంలో మొదటి సారి ప్రవేశించిన కృష్ణవేణి తొలితరం హీరోయిన్ అంటూ కొనియాడారు. ఆమె వంద సంవత్సరాల పండుగ ముందుగా తలపెట్టిన ఘనత ఆకృతికి దుక్కుతుందన్నారు. కృష్ణవేణి కూతురు నిర్మాత ఎన్ ఆర్ అనురాధ దేవి మాట్లాడుతూ అమ్మ క్రమశిక్షణ ఆమెను ఉన్నత



స్థానంలో నలబెట్టిందన్నారు. ఆకృతి సుధాకర్ మాట్లాడుతూ ఈనెల 24న ప్రసాద్ లాబ్స్ ప్రివ్యూ థియేటర్‌లో ఆకృతి నిర్వహించే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టూరిజం, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమానికి సారిపల్లి కొండలరావు అధ్యక్షత వహిస్తారని, ప్రసాద్ లాబ్స్ అధినేత రమేష్ ప్రసాద్‌తో పాటు సినీ ప్రముఖులు మురళీమోహన్, బ్రహ్మానందం, జయసుధ, రోజారమణి, తెలంగాణ రాష్ట్ర పిసిసి ఎస్.సి డిపార్ట్‌మెంట్ చైర్మన్ నగరి గారి ప్రీతమ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొంటారని ఆకృతి సుధాకర్ వివరించారు.

## హస్తినాపురం జడ్పీ రోడ్‌లో నూతనంగా దశమి గ్రాండ్ రెస్టారెంట్ ప్రారంభం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే వ్యాపారంలో వృద్ధిని సాధిస్తారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హస్తినాపురం డివిజన్ జడ్పీ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన దశమి గ్రాండ్ మల్టీ కుషన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార రంగంలో రాణించాలని సంకల్పం ఉన్నప్పుడు ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని నలుగురికి ఉపాధి కల్పించడం అభినందనీయమన్నారు. రెస్టారెంట్ కు వచ్చే ప్రతి ఒక్కరి కి అందుబాటులో ఉండే విధంగా రేట్లను ప్రకటించి నాణ్యమైన ఆహారాన్ని అందించాలనీ నిర్వాహకులు మర్రి సురేష్ రెడ్డికి సూచించారు. నిర్వాహకులు సురేష్ రెడ్డి మాట్లాడుతూ మా రెస్టారెంట్లో అనుభవజ్ఞులైన చెఫ్ లతో నాణ్యమైన పదార్థాలు అందించడమే మా లక్ష్యం అన్నారు. రుచి, సుచి లతో నాన్ వె జ్ ,చైనీస్ తండూరి ,కబాబ్ వంటి ఆహార పదార్థాలు కస్టమర్లకు అందిస్తామన్నారు.

## కళింగ కల్చరల్ హాలులో చేనేత, పట్టు ఉత్పత్తుల ప్రదర్శన షురూ !



హైదరాబాద్, మేజర్ న్యూస్: గ్రామీణ హస్తకళా వికాస్ సమితి నేతృత్వంలో కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన హ్యాండ్ టూ హ్యాండ్ – సాంప్రదాయ చేనేత పట్టు ఉత్పత్తుల వస్త్ర ప్రదర్శన వర్ధమాన నటి కార్తీక ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతి లో సిల్క్, హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందనీ, నేటికి వాటిపై వన్నె తగ్గలెదన్నారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని అన్నారు. నిర్వాహకులు జయెష్ మాట్లాడుతూ, ఈ నెల 31 వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 నగరాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 50 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు

## క్యాష్ ఫ్రీ ప్రెమెంట్స్ ఆర్‌బిఐ నుండి చెల్లింపు లైసెన్స్‌ని పొందిన అగ్రిగేటర్

**భారతదేశం అంతటా వ్యాపారుల ఆన్‌బోర్డింగ్ ప్రారంభమవుతుంది**

హైదరాబాద్, మేజర్ న్యూస్: క్యాష్ ఫ్రీ ప్రెమెంట్స్ , భారతదేశం యొక్క ప్రముఖ చెల్లింపులు ఏ పై ఐ కంపెనీ, ర్ బి ఐ ద్వారా చెల్లింపు అగ్రిగేటర్ లైసెన్స్ మంజూరు చేయబడింది. క్యాష్ ఫ్రీ ప్రెమెంట్స్ లైసెన్స్ పొందిన మొదటి చెల్లింపు సేవా ప్రదాత కంపెనీలలో ఇది ఒకటిగా మారింది. క్యాష్ ఫ్రీ ప్రెమెంట్స్ ఈ లైసెన్స్ పొందిన తర్వాత, దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారులు ఇందులో చేరడం ప్రారంభించారు. కంపెనీ ప్రతినిధి మాట్లాడుతూ ఆర్ బి ఐ నుండి చెల్లింపు అగ్రిగేటర్ లైసెన్స్ పొందడం క్యాష్ ఫ్రీ ప్రెమెంట్స్ ఒక ముఖ్యమైన విజయం. ఇది సమ్మతిపై మా దృష్టిని ప్రదర్శిస్తుంది. ప్రస్తుతం, 3,00,000 కంటే ఎక్కువ వ్యాపారాలు క్యాష్ ఫ్రీ ప్రెమెంట్స్ చెల్లింపు సేకరణ, పే-అవుట్‌లు, బల్క్ రీఫండ్‌లు, ఖర్చు రీయింబర్స్‌మెంట్, లాయల్టీ మరియు రివార్డ్ ప్రొడక్ట్ ఆఫర్‌లను ఉపయోగిస్తున్నాయి. క్యాష్ ఫ్రీ ప్రెమెంట్స్ ఆన్‌లైన్ చెల్లింపు అగ్రిగేటర్‌లలో ఒకటి. 50% కంటే ఎక్కువ మార్కెట్ వాటాను కలిగి ఉన్న దాని చెల్లింపులతో భారతదేశంలో బల్క్ డిస్బర్సల్‌లలో ఇది అగ్రగామిగా ఉంది. భారతదేశపు అతిపెద్ద రుణదాత అయిన ఎస్ బి ఐ క్యాష్ ఫ్రీ ప్రెమెంట్స్ లో పెట్టుబడి పెట్టడం బలమైన చెల్లింపుల పర్యావరణ వ్యవస్థకు కంపెనీ ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది. క్యాష్ ఫ్రీ ప్రెమెంట్స్ భారతదేశం కాకుండా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, కెనడా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి ఎనిమిది దేశాలలో ఉపయోగించబడుతున్నాయి.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవనీ



మిరుదొడ్డి/ సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : చేసే ప్రతి పనిని ప్రభావితం చేసే నమూనాలు, ఆకారాలు మరియు సంఖ్యల సార్వత్రిక భాష లాంటిదే గణితమని స్థానిక విజ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సుతారి ఆంజనేయులు అన్నారు. శుక్రవారం రోజున పాఠశాల ఆవరణలో గణిత శాస్త్ర జ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు గణితం పై బహుముఖ ప్రజ్ఞ, వ్యాసరచన , ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలైన వారికి బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తర్కం మరియు తార్కికం దాని సూపర్ పవర్స్గా, గణితశాస్త్రం నైరూప్య ఆలోచనల వెనుక రహస్యాలను ఆవిష్కరిస్తుందని అన్నారు. చిగణితశాస్త్రం ప్రతి వ్యక్తిలో మెరుగైన సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న గణిత శాస్త్రజ్ఞులు నమూనాలు మరియు విధానాలను అన్వేషిస్తూ, కొత్త ఊహాగానాలను రూపొందించారని అన్నారు. సంపూర్ణంగా ఎంచుకున్న సూత్రాలు మరియు నిర్వచనాల నుండి ఖచ్చితమైన తగ్గింపుల తర్వాత సత్యాన్ని ఏర్పాటు చేస్తారని తెలిపారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 22 జాతీయ గణిత దినోత్సవం , గణిత దినోత్సవాన్ని జరుపుకుంటామని చెప్పారు. ఈ పవిత్రమైన రోజు ప్రతి ఒక్కరి జీవితంలో గణితానికి ఉన్న ప్రాముఖ్యతను సూచిస్తుందని, ప్రజలు తమ స్వీయ-అభ్యాస నైపుణ్యాలను పెంచుకోవడానికి మరియు మరింత హేతుబద్ధంగా ఆలోచించేలా ప్రేరేపిస్తుందని అన్నారు. చిరామానుజన్ జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని, దేశంలోని పురాతన శా యు అకాడమీ అయిన నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, ఇండియా వార్షిక వర్క్షాప్ను నిర్వహిస్తుందని అన్నారు. శ్రీనివాస్ రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన కృషి ఆకస్మిక గణిత శాస్త్రజ్ఞుడైన శ్రీనివాస్ రామానుజన్, ఇరవయ్యవ శతాబ్దంలో వివిధ గణితశాస్త్ర డొమైన్లకు తన అపారమైన కృషి ద్వారా గణితాన్ని పునర్నిర్మించారని కొనియాడారు. అతని ఆవిష్కరణలు అనంత శ్రేణి, గణిత విశ్లేషణ, సంఖ్య సిద్ధాంతం, నిరంతర భిన్నాలు మరియు ఆట సిద్ధాంతం వంటి గణిత శాస్త్రానికి సంబంధించిన అనేక రంగాలపై ప్రభావం చూపాయని అన్నారు. రోజువారీ జీవితంలోని వివిధ అంశాలలో గణితం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపత్, తిరుమల రాణి, బాల్ లక్ష్మి, స్వప్న, మనస్విని, తార తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**–డి.అంజయ్య మండల విద్యాధికారి**




సదాశివపేట మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని అన్ని పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాపూర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందికంది, శ్రీ సరస్వతి శిశు మందిర్ సదాశివపేట, ఆక్స్ ఫర్డ్ పాఠశాల సదాశివపేట పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలు చూసి విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. విజ్ఞానానికి ఆధ్యాత్మికం జోడించి ఉత్తమ పౌరులుగా మారి దేశానికి,సమాజానికి సేవలు అందించాలని మండల విద్యాధికారి డి.అంజయ్య సూచించారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం మరియు గీతా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్, కాన్వోపాత్ర, టి.సంగమేశ్వర్, పి.సంగమేశ్వర్, సిఆర్పి రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో ఆటో యూనియన్ నాయకులు నిరసన



తూప్రాన్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సోనియా గాంధీ గారి పుట్టినరోజు అని చెప్పి వారి పుట్టినరోజు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మహిళలకు మహాలక్ష్మి స్కిమ్ కింద ఉచిత ప్రయాణం కల్పించడం వలన రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్ రోడ్డున పడ్డారు ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్లు వారి ఉపాధి కోసం కొట్లాడుతున్నారు మెదక్ జిల్లా తూప్రాన్ లో ఆటో యూనియన్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏర్పుల బాల్ రాజ్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు అందరం కలిసి ఈరోజు బస్టాండ్ వద్ద నిరసన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు జీవనభృతి కింద నెలకు 15 వేల రూపాయలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పారు అదేవిధంగా సంక్షేమ బోర్డు కూడా ఏర్పాటు చేయాలని మరియు అర్హులైన ఆటో డ్రైవర్లను ఆర్టీసీలో తీసుకొని హెల్పర్లుగా డ్రైవర్లుగా ఆటో ల సేవలను ప్రభుత్వ సంస్థలలో ఉపయోగించుకోవాలని డిమాండ్ చేశారు.

# కుటుంబంలోని ఓటర్లను ఒకే భూతులో చేర్చాలి

**–తహసీల్దారుకు వినతిపత్రమందజేసిన కాంగ్రెస్ సోషల్ మీడియా నాయకులు**



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ శ్యామ్ కు ఓటర్ జాబితాలో నూతనంగా నమోదైన,గతంలో నమోదు చేసిన కుటుంబంలోని ఓటర్లను ఒకే భూతుయందు,ఒకే దగ్గర చేర్చాలని కాంగ్రెస్ సోషల్ మీడియా నాయకులు మానాల రవి,దోనే వెంకటేశ్వర్ రావు,మెట్ట నాగారాజు,మహేశ్ వినతిపత్రాలందజేశారు. ఇతర రాష్ట్రాల నుండి జీవానోపాధి కోసం వచ్చి స్థానిక ఓటర్లుగా నమోదు చేసుకున్న వారిని గుర్తించి ఎన్నికల నిబంధనల ప్రకారం తగు చర్యలు చేపట్టాలని తహసిల్దారుకు విజ్ఞప్తి చేసినట్టు కాంగ్రెస్ సోషల్ మీడియా నాయకులు తెలిపారు.

# కాంట్రాక్టు కార్మికుల వేతనాలు ఎగ్గొట్టే కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలి

**కాంగ్రెస్ సీనియర్ నేత లక్ష్మారెడ్డి**



జిన్నారం మేజర్ న్యూస్:కాంట్రాక్టు కార్మికుల వేతనాలు ఎగ్గొట్టే కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నేత పుల్లగూర్ల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బొల్లారం పారిశ్రామిక వాడ లో వివిధ పరిశ్రమల్లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడం లేదని నాలుగు రోజులు , అయిదు రోజులు పని చేసిన కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్లు కార్మికుల శ్రమదోపిడికి గురిచేస్తూ కోట్లాది రూపాయలకు పడగలెత్తున్నారని, ఇలాంటి కాంట్రాక్టర్ల ఆగడాలు చూస్తూ ఊరుకోబోమని ఈ విషయం పై కార్మిక శాఖ అధికారులకు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేస్తామని అన్నారు. కార్మికుల కు వేతనాలు ఎగ్గొట్టే కాంట్రాక్టర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# అక్బరుద్దీన్ వాఖ్యలను ఖండించిన కేకేసీ



బెజ్జంకి, సూర్యన్యూస్: ప్రజల తీర్పుతోనే సభ్యులందరూ శాసనసభకు ఎంపికయ్యారని. శాసనసభ నిబంధనలను పట్టించుకోకుండా సభ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విరుచుకుపడేలా చేసిన అక్బరుద్దీన్ ఓవైసీ వాఖ్యలను కేకేసీ తెలంగాణ సోషల్ మీడియా కో ఆర్డీనేటర్ మెట్ట నాగారాజు శుక్రవారం ఖండించారు. శాసనసభ మర్యాదను సభ్యులందరూ కట్టుబడి ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాగారాజు విజ్ఞప్తి చేశారు.

# యువత స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలి కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:యువత స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేజేఆర్ ఆనంద కృష్ణా రెడ్డి అన్నారు. శుక్రవారం బాచుపల్లి లో ఒడిశాకు చెందిన రవి దత్తుకు చెందిన నూతన పాన్ షాపు ను ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెంది,మరో నలుగురికి ఉపాధి అవకాశాలు కల్పించాలని, వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెనా, పాండే తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలన సౌలభ్యం కోసమే గ్రామపంచాయతీకి సొంతభవనం

## – సర్పంచ్ సంజీవమ్మ



ఝరాసంగ, మేజర్ న్యూస్: పరిపాలన సౌలభ్యం కోసం గ్రామపంచాయతీ కార్యాలయానికి సొంత భవనం నిర్మించి ప్రారంభించడం జరిగిందని సర్పంచ్ సంజీవమ్మ తెలిపారు. ఝరాసంగం మండలంలోని ప్యారవరం గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ.20 లక్షల వ్యయం చేసి గ్రామపంచాయతీ కార్యాలయానికి నూతన భవనాన్ని నిర్మించారు. ఇట్టి భవనాన్ని శుక్రవారం ఆ గ్రామ సర్పంచ్ సంజీవమ్మ డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయడమే కాకుండా సొంత భవన నిర్మాణం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. తమ పంచాయతీ కార్యాలయానికి సొంత భవనం ఏర్పాటు చేయడంతో పరిపాలన సౌలభ్యంతో పాటు ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పలు రకాల నిధులు మంజూరు చేయడంతో తమ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసుకోగలిగామని ఆమె గుర్తు చేశారు. అందరి సహకారంతో తమ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశామని భవిష్యత్తులో కూడా ఇది కొనసాగుతుందని సర్పంచ్ సంజీవమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ డెవలప్మెంట్ మాజీ చైర్మన్ నరోత్తం, ప్యారవరం గ్రామ కార్యదర్శి రాజ్ కుమార్, ఉప సర్పంచ్ మాణిక్యం,వార్డు సభ్యులు, నాయకులు వెంకటేశం, నరసింహ గౌడ్, ప్రభు పటేల్, రాజు,ఝరాసంగం మండల గ్రామపంచాయతీ కార్యదర్శుల బృందం,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంజీవమ్మ పలువురిని శాలువా కప్పి ఘనంగా సన్మానించి సత్కరించారు.





# ఆలయాలు ముస్తాబు



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : ఈనెల 18న వైకుంఠ ఏకాదశి సందర్భంగా పెద్దశంకరంపేట మండలంలోని ప్రముఖ ఆలయాలు ముస్తాబయ్యాయి. భక్తులు ఈ ఏకాదశిని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోడం ఆనవాయితీగా వస్తుంది. ఈసందర్భంగా పేటలోని గోదా సహిత శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం, రామాలయం, శ్రీ కొప్పోల్ ఉమా సంగమేశ్వర దేవాలయాలు పూలతో సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. సూర్యుడు ఉత్తరాయనికి మారేముందు వచ్చే దనుర్మన శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేక ముక్కోటి ఏకాదశిగా పిలుస్తుంటారు. ఈరోజు వైకుంఠవాకిళ్లు తెరుచుకొని ఉంటాయని ప్రధానంగా వైష్ణవాలయాలలో ఉన్న ఉత్తర ద్వారం ద్వారా భక్తులు తెల్లవారుజామునే భగవంతున్ని దర్శించుకుంటే పుణ్యం వస్తుందని భక్తుల విశ్వాసం.

# బాలాజీ నగర్‌లో నీటి సరఫరా సమస్య కు పరిష్కారం

## కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్: బొల్లారం మున్సిపల్ బాలాజీ నగర్ లో నీటి సరఫరా కు పాత పైపు లైన్ సమస్య తో ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులకు శుక్రవారం ఆరో వార్డు కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి నూతన పైపు లైన్ పనులు దగ్గరుండి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# శ్రీ దత్తాత్రేయ జయంతి మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన

## –రాష్ట్ర బీజేపీ నాయకులు పులిమామిడి రాజు



సదాశివపేట మేజర్ న్యూస్ : పులిమామిడి రాజు యొక్క అభయ ఆంజనేయ స్వామి దైవ సన్నిదికి శ్రీ అవదూత గిరి మహారాజ్ భరదీపూర్ అప్పగారు విచ్చేసి పులిమామిడి రాజు గారి చేతుల మీదుగా శ్రీ దత్త జయంతి మహోత్సవములకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమానికి చెందిన సాయినాథ్ స్వామి, సిద్దార్థ స్వామి పాల్గోని ఆశీర్వాదించారు. బీజేపీ నాయకులు పిట్టల రమేష్, తిర్మల్, అనిల్ రాగం, గుణాకర్, టి రాము, వెంకట్, ఆనంద్, హరీష్ కుమార్, పవన్, సోమశంకర్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కవ్వంపల్లి విజయంతో కొండగట్టుకు పాదయాత్ర

## –శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ వద్ద పాదయాత్ర ప్రారంభం



బెజ్జంకి,సూర్యన్యూస్: మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కవ్వంపల్లి సత్యనారాయణ విజయం సాధించడంతో ఉప సర్పంచ్ బండి వేణు యాదవ్,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,గుభిరే చంద్రం,సంగెం రాజేందర్,గంగుల ఎల్లం,గంగుల ఐలయ్య కొండగట్టు వద్ద అంజనేయ స్వామి ఆలయం వద్దకు పాదయాత్ర చేపట్టారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ కొబ్బరికాయ కొట్టి పాదయాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి... ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## –ఎంపీపీ జంగం శ్రీనివాస్




పెద్దశంకరంపేట, మేజర్ న్యూస్ : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేట పట్టణంలో సంస్కార్ పాఠశాలలో గణిత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గణిత శాస్త్రపితామహుడు రామానుజం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు ప్రదర్శించిన గణిత ఎగ్జిబిషన్లు పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి తిలకించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారికి ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యనారాయణ, వైస్ ఎంపీపీ లక్ష్మి రమేష్ ఎంపీటీసీలు వీణా సుబాద్ గౌడ్, స్వప్న రాజేశ్వర్, కరస్పాండెంట్ సీతారామరావు, రాజేశ్వర్, ప్రధానాచార్యులు వీరప్ప, రాజశేకర్రెడ్డి, రామచంద్రాచారి, తదితరులున్నారు.

# నియోజకవర్గంలోని అన్ని చెరువులను సుందరీకరిస్తాం

## గచ్చిబౌలి ఎల్లమ్మ చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి గచ్చిబౌలి డివిజన్ లోని ఎల్లమ్మచెరువు సుందరీకరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చెరువులో కలుషిత నీరు చేరకుండా డ్రైనేజీ వ్యవస్థ పనుల్లో వేగం పెంచాలని, చెరువు కట్ట పునరుద్ధరణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని చెరువులను సమగ్ర అభివృాఎద్ధితో సుందరీకరణ చేపట్టి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని అధికారులకు సూచించారు. చెరువు కట్ట పటిష్ట పరిచేలా పునరుద్ధరణ, మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం, అలుగు మరమ్మతులు, చెరువుల కట్ట, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. అభివృాఎద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాయినేని చంద్రకాంత్ రావు, సాయివైభవ్ కాలనీ వాసులు పద్మ, అశోక్ రాజు, సత్యనారాయణ, రాజశేఖర్, శ్రీనివాస్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనకు నిదర్శనం ప్రజావాణి కార్యక్రమం

## సత్వరమే సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న అధికారులు : శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : హైదరాబాద్లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పాల్గొని శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్యలపై ప్రజావాణి ఇంచార్జి కలెక్టర్ హరి చందనకు స్థానిక ప్రజలతో కలిసి వినతిపత్రాన్నిఅందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన కార్యక్రమాల్లో ప్రజావాణి కార్యక్రమం ఒకటని దీనికి ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని అన్నారు. మాదాపూర్ లోని బసవతారకం నగర్,కేశవ్ నగర్ ఇళ్ల పట్టాలు,ఖానమెట్ భూ సమస్య పరిష్కారం, ఎల్లమ్మబండ బస్తి బస్ సౌకర్యం, చంద్రనాయక్ తండా, ఖానమెట్ స్మశానవాటిక స్థలం సమస్యలు,రెండు పడక గదుల ఇళ్లు,భూ సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు,ప్రజలు,బస్తి నాయకులు తదితరులు ఉన్నారు.

# నేటి తరం యువతకు గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ ఆదర్శప్రాయులు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భారతదేశ గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు శుక్రవారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో హిందూ సేవా సమితి ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. సొసైటీ అధ్యక్షులు రాధాకృాఎష్ణ, ప్రధాన కార్యదర్శులు నిర్మలాదేవిల అధ్యక్షతన ఈ వేడుకలు నయనానందంగా నిర్వహించడం జరిగింది. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ వేడుకల్లో రవికిరణ్ కార్యక్రమ స్పందనకర్తగా వ్యవహరిస్తూ ముందుకు నడిపించారు. దుర్గా మైత్రి శ్రవణోపేతంగా వాయించిన వీణానాదం ప్రేక్షకులను మంత్ర ముగ్దులను చేసింది. అనంతరం బిజెపి మాజీ ఎమ్మెల్సీ రాం చందర్ రావు మాట్లాడుతూ... ప్రపంచ దేశాలు మెచ్చిన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని కొని ఆడారు. నేటి తరం యువకులు వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని విజ్ఞప్తి చేశారు. సమాజం కోసం ఆదర్శవంతమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ తమ బాధ్యతలను సంపూర్ణంగా నిర్వహిస్తున్నటు వంటి హిందూ సేవా సమితి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదర్శప్రాయమని కొనియాడారు. తెలంగాణ హార్టికల్చర్ డైరెక్టర్ చక్రపాణి మాట్లాడుతూ... 2006 నుండి నిర్విరామంగా పలు చైతన్యవంతమైన కార్యక్రమాలను సాహసోపేతంగా నిర్వహిస్తున్నటువంటి రాధాకృాఎష్ణ , నిర్మలలు అభినందనీయులని అన్నారు. సమాజం కోసం జీవితాలను త్యాగాలు చేసిన మహనీయులను , నేటి తరానికి తెలియపరచాలంటే ఇటువంటి కార్యక్రమాలు వారధిగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుమారి లలిత ప్రదర్శించిన కూచిపూడి నృాఎత్యం అందరిని ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోమల, బిజెపి సీనియర్ నాయకులు శారద, వినయ్, వివిధ రంగాల ప్రముఖులు, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్‌లో ప్రీ క్రిస్మస్ వేడుకలు



హయత్ నగర్ మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్లో ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ కమల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని ఎలిమ్ ప్రేయర్ హౌస్ లో నిర్వహించిన సెలబ్రేషన్ భాగంగా కేక్ కటింగ్, చీరలు, కానుకల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమలా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులకు గ్రాండ్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి, గ్రాండ్ క్రిస్మస్ వేడుకలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, గౌరవ అతిథుల చేతుల మీదుగా కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు, చిన్నారులకు, ప్రజలందరికీ ముందస్తు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్, చంద్రశేఖర్ అజాద్, రవి, ఎలియ, శివ, చర్చిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ..మ్మా!అన్నం ఎలా ఉంది

**విద్యార్థినులను ఆత్మీయంగా పలకరించిన**

**పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తాశిల్దార్**

**మాచన రఘునందన్**

**గురుకుల పాఠశాలలో డిటి తనిఖీ**



హైదరాబాద్, మేజర్ న్యూస్: విద్యార్థుల ఆహారం విషయం లో రాజీ ప్రసక్తే లేదని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. శుక్రవారం నాడు ఆయన కందుకూరు లో ఉన్న కె జి బి వి గురుకుల పాఠశాలను ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.. పాఠశాలలు గురుకులాలకు సరఫరా చేస్తున్న బియ్యం నాణ్యత కలిగిన సన్న బియ్యం అని చెప్పారు. అన్నం వండటం లో కూడా జాగ్రత్త లు పఠించి మాడు ఉండకుండా చూడాలన్నారు. విద్యార్థుల తో రఘునందన్ ఆత్మీయంగా మాట్లాడారు మీరు తింటున్న అన్నం ఎలా ఉంది అని ప్రశ్నించారు. ఇంట్లో తిన్నట్టే ఉందా, లేక ఏమైనా ఇబ్బంది ఉందా..అని అడిగారు. అన్నం వండే పాత్రలకు తగిన కళాయి పూత ఉంటే..అన్నం మరింత రుచికరంగా ఉంటుందని సూచించారు. పాఠశాల ప్రాంగణంలో గణిత దినోత్సవం సందర్భంగా ముగ్గు వేసిన విద్యార్థినులను అభినందించారు.

# పూజల్లో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త



హయత్ నగర్ మేజర్ న్యూస్:ఎల్బీనగర్ నియోజకవర్గ పరిదిలోని కొత్తపేట మారుతీనగర్ లో మొగుళ్లపల్లి ఉపేందర్ గుప్తా ఆధ్వర్యంలో 13 ఏండ్లుగా అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమం, అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో ప్రేమ్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదాన నిర్వహించగా ఆయా కార్యక్రమాల్లో టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు.



# చందానగర్‌లో లారీ ఢీకొని వ్యక్తి మృతి



చందానగర్,మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృాఎతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ ఐ సరితా పటేల్ వెల్లడించిన వివరాల ప్రకారం.. యాదాద్రి జిల్లా భువనగిరి కి చెందిన లౌడ్య లాల్ సింగ్ నాయక్ (42) పాపిరెడ్డి కాలనీలో నివాసం ఉంటూ చందానగర్ భారత్ పెట్రోల్ పంపు వెనుక ఇసుక సరఫరా చేసే వ్యాపారం చేస్తున్నాడు. కాగా శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో ఇసుక తీసుకువచ్చేందుకు వెళ్లిన అతను మధ్యాహ్నం 12.30 గంటలకు పాపిరెడ్డి కాలనీలో ఉన్న ఇంటికి భోజనం కోసం వచ్చాడు. అనంతరం భోజనం ముగించుకుని తిరిగి 12.50 గంటలకు స్కూటీ మీద చందానగర్ వెళ్తూ అనూ ఫర్నీచర్ వద్ద యూటర్న్ తీసుకుంటుండగా ఈ క్రమంలో మియాపూర్ నుండి బీహెచ్ఈఎల్ కి వెళ్తున్న లారీ అతివేగంతో దూసుకు వచ్చి స్కూటీని ఢీకొట్టింది. దీంతో కింద పడ్డ అతని పై నుండి లారీ వెళ్లడంతో లాల్ సింగ్ అక్కడికక్కడే మృాఎతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకొని ఘటనా స్థలిని పరిశీలించారు. మృాఎతుడిని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృాఎతుని భార్య భారతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# హైదరాబాద్ సిటీ పోలీస్ వార్షిక రిపోర్టును లాంఛనంగా ఆవిష్కరించిన నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి శుక్రవారం బంజారాహిల్స్ రోడ్ నెం.12లోని తెలంగాణ స్టేట్ పోలీస్ ఇన్‌టెగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ బిల్డింగ్‌లోని ఆడిటోరియం హాల్‌లో 2023 సంవత్సరంలో హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో చోటుచేసుకున్న నేరాలు,ఘోరాలు,శాంతిభద్రతల పరిరక్షణలో నగర పోలీసులు పోషించిన పాత్ర ఇతరరత్రా విషయాలపై ప్రత్యేకంగా రూపొందించిన "హైదరాబాద్ సిటీ పోలీస్ యాన్నివల్ రౌండ్‌అప్-2023కు సంబంధించిన సావనీర్‌ను నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి లాంఛనంగా విడుదల చేశారు. ఈ సావనీర్‌లో నగర పోలీసులు పోషించిన పాత్రకు సంబంధించిన అన్ని విషయాలను ఇందులో పొందుపర్చారు. ప్రధానంగా నేరాలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడంతో పోలీసులు పోషించిన పాత్రలు,ఏంతమేరకు చోరీ సొత్తును నిందితులనుంచి రికవరి చేసినారో,నేరాలకు పాల్పడిన నిందితులను పట్టుకుని జైలుకు పంపించారో,షీ టీమ్ సిబ్బంది ఏంతమంది పోకిరీలను పట్టుకుని జైలుకు పంపించారో, హత్యలకు పాల్పడిన నిందితులను పట్టుకుని,జైలుకు పంపారో, హత్యయత్నంకు పాల్పడిన నిందితులను పట్టుకున్నారో,మొబైల్,చోరి సొత్తు రికవరి తదితర అంశాలకు సంబంధించిన నేరాలకు అడ్డుకట్ట వేయడంలో పోలీసులు పోషించిన కీలక పాత్రను ఈ సావనీర్‌లో రూపొందించారు. ప్రధానంగా రిపబ్లిక్ దినోత్సవ సంబరాలు, మహాశివరాత్రి,హోళి,షబ్బే ఈ బరాత్,శ్రీరామ నవమి ఊరేగింపు,శ్రీహనుమాన్ జయంతి వేడుకలు,షబ్బె ఈ ఖాదర్,రంజాన్,తెలంగాణ రాష్ట్ర అవతరణ,బోనాల పండుగతోపాటు నవంబర్-డిసెంబర్‌లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల బందోబస్తులు,ఎన్నికల ఫలితాల సందర్భంగా శాంతిభద్రతలకు ఏలాంటి విఘాతం కలుగకుండ తీసుకున్న చర్యలకు సంబంధించిన వాటిలో పోలీసులు చేపట్టిన విధులకు సంబంధించిన విషయాలను సావర్‌నీర్‌లో పొందుపరిచారు. ఈ సావనీర్ ఆవిష్కరణలో నగర పోలీసు ఉన్నతాధికారులు,అధికారులు తదితర వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ముగ్గురు ట్రాన్స్‌జెండర్లకు ఆర్థిక పునరావాస పథకం కింద ఆర్థిక సహాయాన్ని అందజేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తన కార్యాలయంలో ముగ్గురు ట్రాన్స్‌జెండర్లకు ఆర్థిక పునరావాస పథకంకింద ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఆర్థిక చెక్కులను అందుకున్న వారిలో ట్రాన్స్ జెండర్లు కాంటే ప్రేమ,చిట్టి మహతి,వాద్యత్ అఖిలేష్ రాజ్‌పుత్‌లు ఉన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసిన ఆర్థిక సహాయంద్వారా ట్రాన్స్‌జెండర్లు తమ జీవనోపాధికోసం ఉపయోగించుకుని తమ కాళ్ళమీద నిలబడి సమాజానికి ఎంతో ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి రాజేందర్‌కూడ పాల్గొన్నారు.



## పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపిల సస్పెండ్‌కు నిరసనగా ధర్నా చౌక్ వద్ద నిరసనను వ్యక్తంచేసిన కార్వాన్ కాంగ్రెస్ నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః పార్లమెంట్ సమావే శాల్లో బి.జె.పి. ప్రభుత్వం 141 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏం.పి.లను సస్పెండ్ చేసినందుకు నిరసనగా శుక్రవారం ఇందిరా పార్కులోని ధర్నా చౌక్‌వద్ద నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో కార్వాన్ ఏ బ్లాకు అధ్యక్షులు కురకుల కృష్ణ, బి బ్లాకు అధ్యక్షులు చంటీ బాబు,నగర కాం।గ్రెస్ ప్రధాన కార్యదర్శి ముంగి రఘుపాల్‌రెడ్డి, ఆకుల చంద్రశేఖర్,కార్యదర్శి అబ్దుల్ హమీద్,గిరి,వినోద్‌సింగ్, కార్వాన్ డివిజ్ తరపున రాంకుమార్,జి.కిషన్,దుర్గా ప్రసాద్,గోవర్ధన్‌రెడ్డి,ఫయాజ్,శ్రీనివాస్,బాషా,భాస్కర్‌లు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## జియాగూడలోని శ్రీరంగనాథ దేవాలయంలో జరిగే వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో పాల్గొనాలంటూ ఆహ్వానం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః జియాగూడలోని చారిత్రాత్మకమైన శ్రీరంగనాథస్వామి దేవాయంలో నిర్వహించే వైకుంఠ ఏకాదశి పండుగ వేడుకల్లో తగిన భాగస్వామ్యం కావాలంటూ టి.పి.సి.సి. వర్కింగ్ ప్రెసిడెంట్ బి. మహేష్‌గౌడ్‌ను ప్రత్యేకంగా డి.సి.సి. అధ్యక్షులు సి.రోహిన్‌రెడ్డి,కార్వాన్ నియోజకవర్గంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు కురకుల కృష్ణ,చంటీ బాబు,గిరి,రాంకుమార్,గజ్రే కిషన్,గోవర్ధన్‌రెడ్డిలుకల్సి ఆయనకు ప్రత్యేకంగా ఆహ్వాన పత్రాన్ని అందజేసి,వైకుంఠ ఏకాదశి పండుగ వేడుకల్లో ముఖ్య అతిథిగా విచ్చేయాలని వారు విన్నవించారు. అందుకు వారు ప్రత్యేకంగా టి.పి.సి.సి. వర్కింగ్ ప్రెసిడెంట్



బి. మహేష్‌కుమార్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘంలో ఎలాంటి గందరగోళం లేదు-కేంద్ర కమిటీ ఖండన

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః కొన్ని పత్రికల్లో,సామాజీక మాధ్యమాల్లో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘంపై,వ్యవస్థాపక అధ్యక్షులు వి. శ్రీనివాస్‌గౌడ్‌పై వస్తున్న ఊహాజనిత నిరాధార అతస్య ప్రచారాన్ని టి.జి.ఓ. కేంద్ర కమిటీ ఏకగ్రవంగా ఖండిస్తున్నది,కొన్ని వార్త పత్రికల్లో వచ్చిన కథనాలను పూర్తిగా అసత్యమని తెలియజేస్తున్నట్లు కేంద్ర కమిటీ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం టి.జి.ఓ.రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ సామల సహదేవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ,కోశాధికారి పి. రవీందర్‌కుమార్,ఉపాధ్యక్షులు వి. సుజాత,కార్యదర్శి బి. వెంకటయ్య,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి.కృష్ణా యాదవ్,వరంగల్ ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ ఏ.జగన్‌మోహన్‌రావులు ఖండనకు సంబంధించిన పత్రిక ప్రకటనను జారీచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర నిర్బంధాల అణిచివేతల మధ్య స్వరాష్ట్ర ఆకాంక్షకోసం జరిగిన తెలంగాణ మలిదశ పోరాటంలో అధికారులంతా ఏకమై వి.శ్రీనివాస్‌గౌడ్ నాయకత్వంలో తెలంగాణ గెజిటెడ్ అధికారులంతా భాగస్వాములం అయ్యి,రాష్ట్ర సాధనలో కీలక భూమికను పోషించడం జరిగిందన్నారు. అధికారులుగా ఉంటూ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం శ్రీనివాస్‌గౌడ్ నాయకత్వంలో సకల జనుల సమ్మెలాంటి ఆనేక ఉద్యమాల్లో పాల్గొని వారి నాయకత్వంలో నిర్బంధాలను ఏదుర్కొని నిలబడడం జరిగిందన్నారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘాన్ని స్థాపించడమే కాకుండా సంఘ ఉన్నతికి ఎంతో పాటుపడిన వ్యవస్థాపక అధ్యక్షులు వి. శ్రీనివాస్‌గౌడ్,సంఘానికి ఏల్లవేళలా అండగా నిలిచారని,వారు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘానికి జీవిత కాలం వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉంటున్నారని వారు చెప్పారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘంలో ఉద్యమకాలంనుంచి కూడ ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్న సంఘం కార్యవర్గంలోని అధ్యక్షులపై అసత్య ప్రచారాలు చేయడాన్నికూడ కేంద్ర కమిటీ ముక్తకంఠంతో ఖండిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈనెల 28 తేదిన ఉదయం 10.30 గంటలకు నాంపల్లి గృహకల్పలోని టి.జి.ఓ. కేంద్ర సంఘం కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంను ఏర్పాటు చేసుకుని,విషయాలన్నింటిని పూర్తిగా చర్చించుకుని తదుపరి కార్యాచరణను ప్రకటించడం జరుగుతుందని వారు తెలిపారు.

## గ్రాడ్యుయేట్లకు మధ్యవర్తిత్వ నైపుణ్యాలను నేర్పిస్తాం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సమస్యలను సామరస్యంగా పరిష్కరించడంలో మరియు కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయడంలో మధ్యవర్తిత్వం యొక్క ప్రాముఖ్యత చాలా విలువైనదని లండన్ కు చెందిన రాడంక్స్ లిమిటెడ్ వ్యవస్థాపకులు డాక్టర్ రేణు రాజ్, ఆసరా వ్యవస్థాపకులు హబీబ్ సుల్తాన్ అలీ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగులోని ప్రెస్ క్లబ్లో ఇరువురు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్ వేదికగా ఏర్పాటైన ఆసరా మధ్యవర్తిత్వ కేంద్రానికి యు కే లోని రాడాంక్స్ లిమిటెడ్ మధ్యవర్తిత్వ కేంద్రంనకు ఈ సందర్భంగా ఎంవోయూ కుదుర్చుకున్నారు. మధ్యవర్తిత్వంలో ఏండ్లుగా అనేక కేసులను ప్రపంచవ్యాప్తంగా పరిష్కరిస్తున్న రాడాన్క్స లిమిటెడ్ ఆశ్రాకు అండగా నిలుస్తుందని చెప్పారు. ఇందులో భాగంగా 18 19 తేదీల్లో లండన్ లోనే హౌస్ ఆఫ్ లార్డ్స లో శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.తాము ఐదు రోజులపాటు ఔత్సాహికులకు 40 గంటల శిక్షణను అందించనున్నామని చెప్పారు. భవిష్యత్తు మధ్యవర్తిత్వ నైపుణ్యం కలిగిన ఉద్యోగులదేనని ఈ సందర్భంగా ఇరువురు ప్రకటించారు. కావున హైదరాబాద్ వేదికగా ఏర్పాటు అవుతున్న అశ్రా మధ్యవర్తిత్వ కేంద్రాన్ని ఉపయోగించుకోగలరని ఇరువురు వెల్లడించారు. ఈ సమావేశంలో హైకోర్టు న్యాయవాదులు జి హరికుమార్, తెలంగాణ రాష్ట్ర లీగల్ కోఆర్డినేటర్లు (ఆశ్రా), తెలంగాణ అధ్యక్షులు వెంకటేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ శ్రీనగర్ కాలనీ వేంకటేశ్వర స్వామి టెంపుల్ నుండి ఇరుము డులతో శబరిమలై కి బయలుదేరుతున్న ఇయ్యప్ప స్వాములతో కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ జాతీయ సెక్రటరీ డాక్టర్ పి.వి .రవి శేఖర్ రెడ్డి. పాల్గొన్నవారు. కార్యక్రమం లో చంటిగురుస్వామి ,శ్రీనివాసగౌడ్ గురుస్వా మి ,సంతోష్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు. **మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్**



శుభోదయ నగర్ లో మంచి నీటి పైప్ లైన్ లో వాటర్ ప్రెజర్ తక్కువ వస్తుందని స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు శుక్రవారం వాటర్ వర్క్స ఏ ఈ రోహిత్ తో కలిసి స్థానిక కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ వెళ్లి సమస్యను పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఆలయంలో స్వామి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :నేడు వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయములో వేంచేసి యున్న ★శ్రీ కోదండ రామాలయములో ఉ.3.30 ని.లకు ప్రత్యేక అభిషేకము,★ అనంతరము ఉ.5.30 ని.ల నుండి స్వామివారి ఉత్తర ద్వార (వైకుంట) దర్శన భాగ్యం కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో శ్రీనివాస శర్మ పాలకమండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి లు తెలిపారు.

# అక్రమ ఇసుక రవాణదారులపై అధికారుల చర్యలు

**-రెవెన్యూ అధికారులు వివక్ష చూపుతున్నారని పలువురి అవేదన**
**-అక్రమ ఇసుక రవాణపై చర్యలు తప్పవని తహసిల్దార్ హెచ్చరిక**



బెజ్జంకి, సూర్యన్యూస్: మండలంలోని గాగిల్లపూర్ గ్రామంలోని మోయతుమ్మెద వాగు ఇసుకను అక్రమ రవాణదారులు ఇష్టారాజ్యంగా తొడుకుంటూ విచ్చలవిడిగా ట్రాక్టర్ల ద్వార తరలిస్తూ నిల్వలు ఏర్పాటుచేసి ఇతర ప్రాంతాలకు తరలించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు.మోయతుమ్మెద వాగు నుండి ఇసుకను పదుల సంఖ్యల ట్రాక్టర్ల ద్వార రవాణదారులు తరలిస్తున్నారనే సమాచారం మేరకు శుక్రవారం ఆర్ఐ సుహాసిని వాగు ప్రాంతాన్ని సందర్శించింది.వాగు పరిసర ప్రాంతంలో అక్రమంగా ఇసుకను తరలించడానికి సిద్దంగా ఉన్న వాహనాల్లో మూడు ట్రాక్టర్లను ఆర్ఐ తహసిల్దార్ కార్యలయానికి తరలించి మిగతావి వదిలేసి రావడంతో అక్రమ రవాణదారుల్లో చర్చనీయాంశంగా మారింది.ప్రజాప్రతినిధులు,ఇతర శాఖల అధికారుల అండ ఉండడంతోనే పదుల సంఖ్యలో ఉన్న వాహనాలను వదిలిపెట్టి వెళ్లారని పలువురు రవాణదారులు అవేదన వ్యక్తం చేశారు.గ్రామంలోని ఇసుక రవాణదారులపై అధికారులు వివక్ష చూపుతున్నారని వాపోతున్నారు.అక్రమ ఇసుక వాహనాలను ఆర్ఐ కార్యాలయానికి తరలించిన కొద్ది సమయంలోనే మరికొందరు అక్రమ ఇసుక రవాణదారులు వాగు నుండి ట్రాక్టర్లలో యథావిధిగా ఇసుకను తరలించుకు వెళ్లడం అధికారులు నిర్వర్తిస్తున్న విధుల డొల్లతనానికి నిదర్శనంగా నిలుస్తోందని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు.తహసిల్దార్ అదేశం మేరకు వాగులో అక్రమ ఇసుక రవాణ చేస్తున్న వాహనాలపై తగు చర్యలు చేపట్టడానికి వెళ్లామని.. రవాణదారులు తమ వాహనాలను తరలించుకుపోవడంతో పట్టుబడిన వాటిని తహసిల్ కు తరలించామని ఆర్ఐ తెలిపారు.అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని జరిమాన విధించామని అనుమతి లేకుండా వాగులో ప్రవేశించిన వాటిపై చట్టపరమైన చర్యలకు వేనుకాడబోమని తహసిల్దార్ తెలిపారు.మండలంలో అక్రమ ఇసుక రవాణను కట్టడిచేయడానికి ప్రజాప్రతినిధులు సహకరించాలని తహసిల్దార్ సూచించారు.

# అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**-పాల్గొన్న సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ పులిమామిడి రాజు**



సంగారెడ్డి మేజర్ న్యూస్: సంగారెడ్డి పట్టణంలోని బృందావన్ కాలనీలో అభయ ఆంజనేయ స్వామి 11వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం పీఎంఆర్ ఫౌండేషన్ చైర్మెన్, బిజెపి రాష్ట్ర నాయకుడు పులిమామిడి రాజు అంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంజనేయ స్వామి కృప కటాక్షాలు అందరికీ ఉండాలని తెలిపారు. ఆంజనేయస్వామి దేవాలయాలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రుద్రప్ప, డెవలప్మెంట్ సభ్యుడు కృష్ణా హరి తిరుమల్ కొట్లాపురం శ్రీనివాస్. పిట్టల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

పాపన్నపేట మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామానికి చెందిన పట్నం శంకరయ్య( 61 )అనే రైతు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందినట్లు పాపన్నపేట ఎస్సై మహిపాల్ రెడ్డి వెల్లడించారు. ఆయన సమాచారం మేరకు మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామానికి చెందిన పట్నం శంకరయ్య ఈనెల 22న ఉదయం 11 గంటల ప్రాంతంలో పొలం వద్దకు వెళ్లాడు. అయితే కోతుల నుండి రక్షణ కోసం పొలం చుట్టూ వేసిన విద్యుత్ క0చకు తగిలి పొలంలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయమై అటువైపు వెళ్లిన అదే గ్రామానికి చెందిన నేరెళ్ల పాండు ఫోన్ ద్వారా అతని కుమారుడైన మహేందర్ కు సమాచారం అందించాడు. దీంతో మృతుడు కుమారుడు మహేందర్ పొలం వద్దకు వెళ్లి చూడగా అతని తండ్రి శంకరయ్య విద్యుత్ కంచెకు తగిలి మృతి చెంది ఉన్నాడు. దీంతో అతని కుమారుడు మహేందర్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని సమగ్ర విచారణ జరుగుతున్నట్లు ఎస్సై మహిపాల్ రెడ్డి వివరించారు.

# ఘనంగా జిల్లా యువజన ఉత్సవాలు



సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా యువజన ఉత్సవాలు ఘనంగా శుక్రవారం రోజున ప్రారంభమయ్యాయి ,ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా యువజన సంక్షేమ మరియు క్రీడల శాఖ అధికారి జొన్నల నాగేందర్ వ్యవహరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శాడ సత్యనారాయణ రెడ్డి హాజరై మాట్లాడుతూ భారతదేశం అత్యధిక యువ జనాభా కలిగిన దేశం అని అన్నారు మన తెలంగాణ రాష్ట్రంలో యువత యొక్క పాత్ర అమోఘమైందని తెలంగాణ రాష్ట్ర సాధనలో యువతి యువకులు చేసిన పోరాట ఫలితమే స్వరాష్ట్రంలో జీవనాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని వైభవాన్ని ప్రతి ఒక్కరు తప్పకుండా ఆచరిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు, యువతలో ఉన్న శక్తిని వెలికి తీయడానికి ఇలాంటి యువజన ఉత్సవాలు చాలా ఉపయోగపడతాయి అన్నారు . జాతీయ యువజన అవార్డు గ్రహీత జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఒక నూతన యువజనపాల్సిని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు, గ్రామీణ మరియు పట్టణ యువతీ యువకులను సాంస్కృతిక రంగాల్లో అలాగే క్రీడ రంగాల్లో రాణించడానికి ప్రత్యేకమైనటువంటి పాలసీని తీసుకువచ్చి వారిని అభివృద్ధి పరచాలని అన్నారు, ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర అకౌంటెంట్ కిరణ్ కుమార్ యువజన అవార్డు గ్రహీతలు సుభాష్ చంద్రబోస్ అధికం రాజు , న్యాయ నిర్నేతలు బాలకిషన్ ,మహేందర్,ముక్కపల్లి శ్రీనివాస్,స్వామి కన్నా ,యువజన సంక్షేమ శాఖ సిబ్బంది శ్రీనివాస్ గౌడ్,నాగార్జునా,ప్రవీణ్, జైన్ విజయ్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువతీ యువకులు పాల్గొన్నారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు, జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో ఎంపికైన ఎనిమిది విభాగాల వారిని రాష్ట్ర స్థాయిలో జరుగు యువజనోత్సవలకు పంపటం జరుగుతుంది అన్నారు

# నక్క వాగులో... ఇసుక మాఫియా...?

మొదటిపేజీ తరువాయి...
యదేచ్ఛగా పర్యావరణ వినాశనం జరుగుతున్నా స్పందించే నాధుడే లేదు. ఈ భాగోతం ఎక్కడో సాగుతుంది అనుకుంటే పొరపాటే జిల్లా కేంద్రానికి అతి సమీప మండలాలైన సంగారెడ్డి కంది పటాన్ చెరు మండలాలలో ఎదేచ్ఛగా సాగుతుంది. ఈ వ్యాపారం చేసే చాలా మంది వ్యాపారులపై పలు పోలీస్ స్టేషన్లలో చాలా వరకు కేసులు ఉండి, కొన్ని సందర్భాల్లో బైండోవర్లు సైతం జరిగినా భయపడకపోవడానికి కారణం వీరి వెనక ఓ బడా నేత ఉన్నట్లు వినికిడి. ఈయన ద్వారా పలు శాఖలకు చెందిన గ్రామస్థాయి అధికారి నుండి జిల్లా స్థాయి అధికారులు వరకు క్రమం తప్పకుండా ప్రతి నెల ముడుపులు ముట్ట చెబుతున్నట్లు బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. తూతూ మంత్రంగా దాడులు.. కేసులు.!

ఈ అక్రమ వ్యాపారం పై ఎవరైనా అధికారులకు సమాచారం అందిస్తే అధికారులు స్పందించడం లేదని సంబంధిత గ్రామ ప్రజలు అంటున్నారు. ఈ బాగోతంపై పత్రికల్లో వచ్చే వార్త కథనాలపై తప్పని పరిస్థితుల్లో తూతూ మంత్రంగా దాడులు నిర్వహించి ఇసుక ఫిల్టర్లను పాక్షికంగా ధ్వంసం చేసి నామమాత్రపు జరిమానా విధించి మమా.. అంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రెండు రోజుల తర్వాత మళ్లీ పాత కథే. ఈ అక్రమ వ్యాపారులపై అధికారులకు ఎందుకు అంత జాలియో అర్థం కాని పరిస్థితి. అక్రమ వ్యాపారం వల్ల నిత్యం లక్షల్లో వ్యాపారం సాగిస్తుంటే వాల్టా చట్టం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. కానీ అధికారులు మాత్రం కంటి తూడుపు చర్యలతో సరిపెడుతున్నారు.

## అక్రమార్కులపై కొరడా జులిపించాలి..!

అక్రమ వ్యాపారం సాగించే అసాంఘిక శక్తుల ఆగడాలపై ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరిస్తే ఈ అక్రమతంతు సాగుతుందా అంటూ ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. గ్రామస్థాయి అధికారులు నిత్యం నిఘా సారిస్తే అక్రమార్కులు ఎందుకు బరితెగిస్తారు.? అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమిస్తే అక్రమ దందా ఆపడం అసాధ్యమా..?ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి కఠినంగా వ్యవహరించాలి. అక్రమార్కులపై ఉక్కు పాదం మోపితే ఇటు వాల్టా చట్టానికి, అటు పర్యావరణాన్ని కాపాడినట్లు అవుతుందనీ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీదత్త గిరిలో వైభవంగా బోనాలు ఊరేగింపు



ఝరాసంగం,మేజర్ న్యూస్: దత్త జయంతి మహోత్సవాలలో భాగంగా శుక్రవారం బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమంలో బోనాల ఊరేగింపు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.ఆశ్రమంలో ఈ నెల 26న శ్రీ దత్తాత్రేయ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆశ్రమ ఆవరణంలో వెలసిన గ్రామ దేవత శ్రీ రేణుకా మాత అమ్మవారికి బర్దీపూర్ గ్రామ మహిళలు, గ్రామస్తులు బోనాల కార్యక్రమాన్ని కనుల పండుగగా నిర్వహించారు. శివశక్తుల పూనకాలు పోతురాజుల విన్యాసాల మధ్య కొనసాగిన ఈ కార్యక్రమంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. బోనాల కార్యక్రమం నిర్వహించిన మహిళలకు ఆశ్రమ పీఠాధిపతులు మాతృశ్రీ అనసూయ మాత, శ్రీ శ్రీ శ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ సాదరంగా స్వాగతం పలికారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే జాతరకు ముందు శ్రీ రేణుక మాత అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని తెలంగాణ రాష్ట్రం విభిన్న సంస్కృతులకు నిలయమని వారు అన్నారు. కాగా రేపటి నుండి ఆశ్రమంలో శ్రీచండి, శ్రీ దత్త హోమాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్, నిర్వాహకులు కోరారు.